రాగం: హంసానంది

తాళం:  ఖండచాపు

విశ్వప్రకాశునకు వెలియేడ లోనేడ
శాశ్వతునకూహింప జన్మమికనేడ

1. సర్వపరిపూర్ణునకు సంచారమికనేడ
నిర్వాణమూర్తికిని నిలయమికనేడ
వుర్వీధరునకు గాలూద నొకచోటేడ
పార్వతీస్తుత్యునకు భావమికనేడ

2. నానాప్రభావునకు నడుమేడ మొదలేడ
ఆననసహస్రునకు నవ్వులివలేడ
మౌనిహృదయస్థునకు మాటేడ పలుకేడ
జ్ఞానస్వరూపునకు గానవిననేడ

౩. పరమయోగీంద్రునకు పరులేడ తానేడ
దురితదూరునకు సంస్తుతినిందలేడ
తిరువేంకటేశునకు దివ్యవిగ్రహమేడ
హరికి నారాయణున కవుగాములేడ